# ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక



## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక


సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 2 | సంచిక: 356 | పేజీలు: 4 | వెల: రూ.3/- | గురువారం 3 ఏప్రిల్ 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


# ఎల్ఆర్ఎస్ గడువు పెంపు

## ఏప్రిల్ 30 వరకు పెంచుతూ ఆదేశాలు




హైదరాబాద్, ఏప్రిల్ 2 (ప్రభాత ఉదయం): తెలంగాణ ప్రజలకు రేవంత్ రెడ్డి సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపు గడువును ఈ మాసాంతానికి అంటే.. ఏప్రిల్ 30వ తేదీ వరకు పెంచుతూ ప్రభుత్వం బుధవారం ఆదేశించింది. ఈ గడువు మార్చి 31వ తేదీతో పూర్తయింది. కానీ ఈ గడువును పెంచుతూ పురపాలక శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఇక ఏప్రిల్ 30వ తేదీ వరకు ఎల్ఆర్ఎస్‌కు 25 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. మరోవైపు ఈ ఎల్ఆర్ఎస్ ప‌క్రియ ద్వారా ఇప్పటికే లే అవుట్లను క్రమబద్ధీకరణ చేసింది. దీని ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సుమారుగా రూ. 1000 కోట్లకు పైగా ఆదాయం సమకూరినట్లు సమాచారం. అలాగే ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ మున్సిపాలిటీ–ల పరిధిలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు 15.27 లక్షలు వచ్చాయి. వాటిలో 15,894 దరఖాస్తులను ప్రభుత్వాధి కారులు తిరస్కరించారు. ఇక ప్రాసెస్ అయిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు 6. 87లక్షలు కాగా.. ఎల్ఆర్ఎస్ ఫీజు రూ. 8.65 లక్షలు పెండింగ్‌లో ఉంది. వీటితో పాటు– ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించిన దరఖాస్తులు 2.6 లక్షలు కాగా.. వాటికి సంబంధించి ప్రొసీడింగ్ ఇచ్చిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు 58, 032 ఉన్నాయని అధికార వర్గాలు వెల్లడించాయి. ఇక ఈ ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపు గడువును పెంచడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే.. ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ వివరాలను వెబ్‌సైట్ పోర్టల్‌లో పొందు పరిచింది. అయితే అందులోని ప్రభుత్వ ధరలకు.. బయట మార్కెట్ విలువకు పూర్తి వాస్తవ విరుద్ధంగా ఉంది. అలాగే ఎల్ఆర్ఎస్ కోసం ప్రభుత్వం ఫోన్ నెంబర్‌ను ప్రజలకు అందుబాటు–లోకి తీసుకు వచ్చింది. ఆ నెంబర్ సైతం సక్రమంగా పని చేయడం లేదంటూ ప్రజల నుంచి ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి. అలాగే వెబ్ సైట్ పోర్టల్‌లోని అంశాలపై ప్రభుత్వం దృష్టికి ప్రజలు తీసుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. అదీకాక ఎల్ఆర్ఎస్ గడవు సమీపిస్తున్నా.. ప్రభుత్వం ఎటు–వంటి చర్యలు తీసుకోలేదంటూ పలువురు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి వెళ్లింది. అలాంటి వేళ.. ఎల్ఆర్ఎస్ ఫీజు గడువును మరో నెల రోజులు పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందుకు సంబంధించిన ఆదేశాలు జారీ చేసింది.



## రజతోత్సవాలపై నియోజకవర్గాల వారీగా సమావేశాలు

### నియోజకవర్గానికి లక్షమంది తరలింపు

### మెదక్, నిజామాబాద్ నేతలకు కేసీఆర్ సూచన

గజ్వేల్, ఏప్రిల్ 2 (ప్రభాత ఉదయం): భారత రాష్ట్ర సమితి పార్టీ రజతోత్సవ మహాసభ సందర్భంగా నియోజక వర్గాల వారీగా సన్నాహక సమావేశాలు నిర్వహించాలని నేతలకు పార్టీ అధినేత కెసిఆర్ సూచించారు. సభఏర్పాట్లపై ఆ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఎర్రవెల్లిలోని నివాసంలో సన్నాహక సమవేశం నిర్వహించారు. ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాల ముఖ్యనేతలు సమావేశానికి హాజరయ్యారు. ఈ నెల 27న జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లపై కేసీఆర్ పార్టీ నేతలకు దిశానిర్దేశంచేశారు. నియోజకవర్గానికి లక్ష మందికి తగ్గకుండా సభకు తరలించేలా ప్రణాళిక రూపొందించాలన్నారు. మహాసభ ప్రజలకు మనోధైర్యం వచ్చేలా ఉండాలని.. మహాసభకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు– చూసుకోవాలని నేతలకు సూచించారు. సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ–ఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు, సిద్దిపేట జిల్లా పార్టీ అధ్యక్షుడు కే ప్రభాకర్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు ..మిగతా 2లో

## రియల్ ఎస్టేట్ కోసమే సెంట్రల్ వర్సిటీ భూములు

### కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు బిఆర్ఎస్ ఫిర్యాదు

### భూములను కాపాడాలన్న ఎమ్మెల్సీ దాసోజ్ శ్రవణ్

### ఢిల్లీ పెద్దలకు కప్పం కోసమేనని ఎర్రోళ్ల శ్రీనివాస్ ఆరోపణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 (ప్రభాత ఉదయం): రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్ కోసం సెంట్రల్ యూనివర్సిటీని సీఎం రేవంత్‌రెడ్డి విధ్వంసం చేస్తున్నాడని ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్ మండిపడ్డారు. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను బీఆర్ఎస్‌వీ, హెచ్‌సీయూ విద్యార్థులతో పాటు ఎమ్మెల్సీ కలిశారు. భూములను కాపాడాలని కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కేటీఆర్ ఆదేశాల మేరకు కేంద్రమంత్రిని కలిశామన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ.. మానవత్వం లేకుండా కర్కషత్వంతో రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ–లో 400 ఎకరాలను విధ్వంసం చేస్తున్నారని.. రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్ కోసం యూనివర్సిటీ–ని విధ్వంసం చేస్తున్నారన్నారు. భూములను కాపాడుతామని కేంద్రమంత్రి హామీ ఇచ్చారని.. భారత జాతీయ పక్షి నెమళ్లు కాపాడాలని ఘోషిస్తున్నాయన్నారు. సుప్రీంకోర్టులో హెచ్‌సీయూ భూములు గెలవగానే.. వాటిని తాకట్టు–పెట్టి రూ.20వేలకోట్ల అప్పు తెచ్చారని.. శత్రుదేశాలపై



యుద్ధం చేసినట్లు– హెచ్‌సీయూపై సీఎం, రాష్ట్ర ప్రభుత్వం దాడి చేస్తోందని విమర్శించారు. సీఎం రేవంత్ నీచంగా వ్యవహరిస్తున్నారని.. ఒక జింకను చంపితే ఐదేళ్ల శిక్ష సల్మాన్ ఖాన్‌కు పడితే.. వందల నెమళ్లు.. జింకలను చంపుతున్న రేవంత్‌రెడ్డికి ఎన్నేళ్ల శిక్ష పడాలని ప్రశ్నించారు. రియల్ ఎస్టేట్ బ్రోకర్ లా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని.. యూనివర్సిటీ– విధ్వంసంపై రాహుల్ గాంధీ స్పందించాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి రాజ్యంలో నోరులేని మృగాలు, పేదలు బతకొద్దా? అంటూ నిలదీశారు.




## సెంట్రల్ వర్సిటీ భూములపై విచారణ నేటికి వాయిదా

### ఎక్కడా చెట్లను నరకవద్దని హైకోర్టుఆదేశాలు

హైదరాబాద్, ఏప్రిల్ 2 (ప్రభాత ఉదయం): హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములపై విచారణను తెలంగాణ హైకోర్టు గురువారానికి వాయిదా వేసింది. ఈ భూముల్లోని చెట్లను గురువారం వరకు కొట్టివేయొద్దని ప్రభుత్వాన్ని ఆదేశించింది. కంచ గచ్చిబౌలి భూ వివాదంపై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. పిటిషనర్ తరఫు సీనియర్ కౌన్సిల్ రవిచంద్.. తన వాదనలు వినిపించారు. జీవో 54ను రద్దు చేయాలని కోరుతూ వాదనలు జరిగాయి. వట ఫౌండేషన్ తరఫున సీనియర్ లాయర్ నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు. ఆ క్రమంలో నిబంధనలకు విరుద్ధంగా టీజీఐఐసీకి భూములు అప్పగించారని తెలిపారు. ఈ భూములపై వట ఫౌండేషన్, హెచ్‌సీయూ విద్యార్థులు దాఖలు చేసిన పిటిషన్లపై హైకోర్టులో విచారణ జరిగింది. ఈ భూమిని జాతీయ ఉద్యానవనంగా గుర్తించాలని పిటిషన్‌లో పేర్కొన్నారు.

## లోక్‌సభలో వక్ఫ్ చట్టసవరణ బిల్లు

### చట్ట సవరణ ఎవరికీ వ్యతిరేకం కాదు

### లేకుంటే పార్లమెంట్ స్థలం కూడా వక్ఫ్‌దే అంటారు

### కేంద్రమంత్రి కిరణ్ రిజిజు సంచలన వ్యాఖ్యలు



న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 (ప్రభాత ఉదయం): వక్ఫ్ చట్టంపై వాడీవేడీ చర్చ జరిగింది. లోక్‌సభలో బిల్లుపై పలువురు ఎంపిలు తమ అభిప్రాయాలను తెలియచేశారు. వక్ఫ్ చట్ట సవరణ జరగకుంటే...పార్లమెంట్ భవనం కూడా దాని కిందకు వచ్చేదని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. కేంద్ర ప్రభుత్వం బుధవారం లోక్‌సభ ముందుకు వక్ఫ్ సవరణ బిల్లును తీసుకు వచ్చింది. ఈ బిల్లును సభలో కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ప్రవేశపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించారు. యూపీఏ హయాంలో ఈ వక్ఫ్ చట్టంలో కీలక మార్పులు చోటు చేసుకున్నాయని ఆయన ఆరోపించారు. 1970 నుండి ఢిల్లీలో జరుగుతున్న ఒక కేసులో పార్లమెంట్ భవనంతో సహా అనేక ఆస్తులు ఉన్నాయన్నారు. ఢిల్లీ వక్ఫ్ బోర్డు వీటిని క్లెయిమ్ చేసింది.. ఈ కేసు ప్రస్తుతం కోర్టులో ఉందని ..మిగతా 2లో

## అమీన్‌పూర్ పిల్లల మృతి కేసు.. ఛేదించిన పోలీసులు

### వివాహేతర మోజులో పడి పిల్లలు, భర్తను చంపాలని కుట్ర

### పెరుగు అన్నం తినకపోవడంతో బయటపడ్డ భర్త

### విచారణలో విస్తుపోయే నిజాలు





హైదరాబాద్, ఏప్రిల్ 2 (ప్రభాత ఉదయం): వివాహేతర సంబంధాల కోసమే ఎంతకైనా తెగిస్తున్నారు. కట్టుకున్న భర్త, కన్న పిల్లలను సైతం చంపటానికి వెనుకాడటం లేదు. ఈ నేపథ్యంలోనే అమీన్‌పూర్ పిల్లల మృతి కేసును పోలీసులు చేధించారు. ముగ్గురు పిల్లల మృతి కేసులో తల్లే విలన్ అని గుర్తించారు. విషం పెట్టి కడుపున పుట్టిన ముగ్గురు పిల్లలను తల్లే పాశవికంగా అంతమొందించినట్లు తేల్చారు. వివాహేతర సంబంధం మోజులో ముగ్గురు పిల్లలను హత్య చేసిందని నిర్ధారించారు. గత నెల 27న పిల్లలకు పెరుగన్నంలో విషం పెట్టిందని.. తాను కూడా భోజనం చేసి అస్వస్థతకు గురైనట్టు నాటకం ఆడిందని పోలీసులు తేల్చారు.

## తక్కువకాలంలోనే రేవంత్‌పై వ్యతిరేకత

### భూముల కాపాడటంలో బీఆర్ఎస్ ఎంతో శ్రమించింది

### రేవంత్‌కు పాలన చేతకావడం లేదు : ఎమెల్సీ కవిత



హైదరాబాద్, ఏప్రిల్ 2 (ప్రభాత ఉదయం): సీఎం రేవంత్ పాలన ఎవరికి అర్థం కావడం లేదని.. ఇంత తక్కువ కాలంలో ప్రజావ్యతిరేకత కూడగట్టుకున్న సీఎం ఆయనే అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని నడపలేని స్థితిలో ఉన్నారని కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి దుశ్చర్య వల్ల హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ పడిపోయింది కాబట్టి 400 ఎకరాల భూమిని విక్రయించాలని నిర్ణయించారు అని ఆమె అన్నారు. బుధవారం ఆమె మీడియాలో మాట్లాడుతూ హైదరాబాద్ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా 400 ఎకరాల భూమిని కాపాడింది బీఆర్ఎస్ ప్రభుత్వం అని ఆమె పేర్కొన్నారు. ఆ భూముల పరిరక్షణ కోసం కేసీఆర్ నిర్దేశం మేరకు న్యాయవాదులు కోర్టులో గట్టిగా వాదనలు వినిపించారన్నారు. ఇది యూనివర్సిటీ భూమి అని ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్ళవద్దన్న ఉద్దేశంతో బీఆర్ఎస్ ప్రభుత్వం న్యాయ పోరాటం చేసిందని గుర్తుచేశారు. యూనివర్సిటీ నుంచి తీసుకున్న భూమిని యూనివర్సిటీకే ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. 397 ఎకరాలను ఇతర చోట యూనివర్సిటీకి ఇచ్చామని ప్రభుత్వం వితండవాదం చేస్తుందని మండిపడ్డారు. పరిశ్రమల ఏర్పాటు, భూముల విక్రయం ఆ 397 ఎకరాల్లో చేసుకోవచ్చు కదా..? ప్రభుత్వం పర్యావరణం, ప్రకృతి కోణంలో కూడా ఆలోచించాలి అని కవిత సూచించారు.




## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి ముట్టడికి పిలుపు నేపథ్యంలో.. ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు మూడావత్ రాంబల్ నాయక్ అరెస్టు

### కేశంపేట పోలీస్ స్టేషన్ కు తరలింపు

షాద్ నగర్,ఏప్రిల్02 (ప్రభాత ఉదయం):లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వాలని లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా గిరిజనుల ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడిస్తామని లంబాడి హక్కుల పోరాట సమితి పిలుపునిచ్చిన నేపథ్యంలో షాద్ నగర్ నియోజకవర్గంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మూడావత్ రాంబల్ నాయక్,కాట్రావత్ దేవుజా.నాయక్,ఎల్ ఎచ్ పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోలీసులు అరెస్టు చేశారు.బుధవారం ఉదయం కేశంపేట మండల పోలీసులు రాంబాబు నాయక్ అదుపులోకి తీసుకొని స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా రాంబాల్ నాయక్ మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంటూ ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతులను నొక్కడం కోసమే రేవంత్ రెడ్డి సర్కారు రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన నాయకులను అరెస్టు చేస్తుందని చెప్పారు.ఇది పూర్తిగా ప్రజాస్వామ్య విరుద్ధమని పేర్కొన్నారు.అరెస్టు చేసిన లంబాడీలను బేషరతుగా వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మూడవ శంకర్ నాయక్,విస్లావత్ శ్రీను నాయక్,మూడవత్ శ్రీను నాయక్,కెతావత్ రవీందర్ నాయక్,మూడవత్ రవీందర్ నాయక్,కేతవత్ హనుమంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడి ఆయాల పోస్టులను భర్తీ చేయాలని ఎమ్మెల్యే జిఎంఆర్‌కు విజ్ఞప్తి

కొత్తకోట, ఏప్రిల్ 2(ప్రవక్త ఉదయం) కొత్తకోట మదనపురం మండలంలో ఖాళీగా ఉన్న అంగన్వాడి ఆయాల పోస్టులను భర్తీ చేయాలని కోరుతూ దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ వినతి పత్రం అందజేశారు .బుధవారము ఎమ్మెల్యే కొత్తకోట లోని చౌకధర దుకాణం దగ్గర సన్న బియ్యాన్ని పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడానికి వచ్చిన ఆయనకు విజ్ఞప్తి చేస్తూ కొత్తకోట మండలంలోని అంగన్వాడి ఆయాలు ముమ్మలపల్లి పుల్లారెడ్డి కుంట పామాపురం రాయపేట పాత జంగాయపల్లి సంకిరెడ్డిపల్లి కొత్తకోట పట్టణంలో ఐదు సెంటర్లలో ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయని మదనపురం మండలంలోని కొన్నూరు తండా గోపన్ పేట నేలివిడి తాండ దంతనూరు రామన్ పాడు అగ్రహారం నరసింగపురం ఎల్విడి గ్రామాల్లో ఆయా పోస్టులు కాళీ ఏర్పడ్డాయని ప్రభుత్వం వెంటనే ఈ పోస్టులను భర్తీ చేయాలని ఆయన కోరారు అంగన్వాడి సెంటర్లను బలోపేతం చేయడానికి ఆయా పోస్టులను భర్తీ చేయాలని కొత్తకోట పట్టణంలో అదనంగా మరో ఆరు అంగన్వాడి పోస్టులను కొత్తవిగా ఏర్పాటు చేయాలని కోరారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వము నోటిఫికేషన్ విడుదల చేస్తుందని త్వరలోనే అన్ని సెంటర్లు ఆయా పోస్టులనుభర్తీ చేస్తామని హామీ ఇచ్చారు.



యువ వికాసం దరఖాస్తులను స్వీకరిస్తున్న అధికారులు

## యువ వికాసం దరఖాస్తులను వార్డు కార్యాలయాలలో అందజేయాలి డిప్యూటీ కమిషనర్

బుద్వేల్, ఏప్రిల్ 2(ప్రభాత ఉదయం) రాజీవ్ యువ వికాసం కోసం ఆన్ లైన్ ద్వారా, మీ సేవా కేంద్రాల ద్వార దరఖాస్తు చేసుకున్న వారు ఆ దరఖాస్తు ఫారాలను వార్డు కార్యాలయాలలో అం దజేయాలని డిప్యూటీ కమిషనర్ కె.రవి కుమార్ తెలిపారు. రాజేంద్రనగర్ సర్కిల్ లోని రాజేం ద్రనగర్, అత్తాపూర్, మైలార్దేవుపల్లి, సులేమాన్ నగర్, శాస్త్రీపురం డివిజన్ వార్డు కార్యాలయాలలో ఈ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించినట్లు తెలిపారు. రాజేంద్రనగర్ డివిజన్ వార్డు కార్యాలయంలో బుధవారం రాజీవ్ యువ వికాసం దరఖాస్తులను స్వీకరించారు. ప్రతి రోజు ఉదయం 10:30 గంటల నుంచి మద్యాహ్నం 4:30 గంటల వరకు దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. రాజేంద్రనగర్ డివిజన్ వార్డు కార్యాలయం లో జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ ప్రాజెక్టు ఆఫీసర్ స్వాతి. వార్డు ఆఫీసర్ పద్మావతి, కమ్యూనిటీ ఆర్గనైజర్ లక్ష్మణ్ లు పాల్గొన్నారు.

# మాపై ఆధిపత్యం వద్దు.. గల్లీలోకి రావాల్సిందే

### ప్రధానిపై సీఎం రేవంత్ కామెంట్స్
### మా రాష్ట్రంలో రిజర్వేషన్లు పెంచితే నరేంద్ర మోదీకి వచ్చిన కష్టమేంటి?
### ఢిల్లీలోని జంతర్ మంతర్ బీసీ పోరు గర్జన
### పోరు గర్జనలో ప్రకాష్ గౌడ్,రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"

న్యూఢిల్లీ,రాజేంద్ర నగర్,ఏప్రిల్ 02(ప్రభాత ఉదయం): బీసీ బిల్లు ఆలోచనకు స్ఫూర్తి రాహుల్ గాంధీ అని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.బుధవారం నాడు ఢిల్లీలోని జంతర్ మంతర్ బీసీ పోరు గర్జనలో సీఎం పాల్గొని ప్రసంగించారు.భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీని బీసీల లెక్కలు అడిగారని తెలిపారు.ఎక్కడ అధికారంలోకి వచ్చినా కుల గణన చేస్తామని పాదయాత్రలో రాహుల్ గాంధీ స్పష్టంగా చెప్పారన్నారు.పార్టీ విధానపరమైన నిర్ణయం తీసుకుందని తెలిపారు.రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని నిలబెట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.రాహుల్ గాంధీ ఇచ్చిన మాట తెలంగాణలో నిలబెట్టానని తెలిపారు.తండ్రి కొడుకు ఉద్యోగం ఊడకొట్టండి మీకు ఉద్యోగాలు వస్తాయని ఎన్నికల సమయంలో పాదయాత్రలో చెప్పానన్నారు.అన్న ప్రకారమే ఏడాదిలో 59 వేల ఉద్యోగాలు నియమించామని తెలిపారు.బీసీలది ధర్మబద్ధ కోరిక అది నెరవేర్చాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు.బీజేపీ అందుకు సిద్ధంగా లేదని విమర్శించారు.మండల్ కమిషన్‌కు వ్యతిరేకంగా బీజేపీ యాత్ర చేసిందన్నారు.ఇందిరాగాంధీ దళిత్ కాదని..కానీ ఆమె అందరికీ భూములు ఇచ్చారని..ఇల్లు కట్టించారని అన్నారు. అసైన్డ్ భూములు ఇందిరాగాంధీ ఇచ్చారన్నారు. రాహుల్ మాట ప్రకారం..బీసీలకు 42శాతం రిజర్వేషన్ల తీర్మానం ఆమోదించిన తేదీ ఫిబ్రవరి 4 అని..ఫిబ్రవరి 4ను సోషల్ జస్టిస్ డే గా జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు.జనగణనలో కులగణన చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారన్నారు.అందుకే బీజేపీ కుట్రపూరితంగా జనగణన వాయిదా వేస్తోందని మండిపడ్డారు.తెలంగాణలో కులగణన చేసి బీసీల లెక్క 56.36 శాతం అని తేల్చిందని.. గుజరాత్ సహా దేశంలో ఏ రాష్ట్రంలోనూ కులగణన చేయలేదన్నారు.రాహుల్ గాంధీ మాట ప్రకారం తెలంగాణ మొట్టమొదటి సారి కులగణన చేసిందన్నారు.స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెంచమన్న డిమాండ్ మాత్రమే కాదు,ఉద్యోగ,విద్య రంగంలో కూడా ఈ పెంపు ఉండాలని నిర్ణయించామన్నారు.రిజర్వేషన్ల పెంపు కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న వ్యవహారమని..అందుకే మేము తీర్మానం చేసి కేంద్రానికి పంపించామని తెలిపారు. అయిననూ హస్తిన పోయి రావలె 'మేము మా రాష్ట్రంలో పెంచుకుంటాం అన్నాం.మీ (మోదీ) రాష్ట్రంలో చేయమని మేము అడగలేదు.మా రాష్ట్రంలో రిజర్వేషన్లు పెంచితే నరేంద్ర మోదీకి వచ్చిన కష్టమేంటి? మా పిల్లల చదువులు,ఉద్యోగాలు,రాజకీయ అవకాశాల కోసం 42 శాతం ఇవ్వాలని మేం ప్రయత్నం చేస్తుంటే..మీకు ఏం కష్టం వచ్చింది? మా తీర్మానం ప్రకారం రిజర్వేషన్లు పెంచమని కోరుతూ బీజేపీ నేతలను బీసీ సంఘాలు కలిశాయి.అయినా ఉలుకు లేదు.పలుకు లేదు.అందుకే ఢిల్లీలో బీసీ మహా ధర్నా చేపట్టాల్సిన పరిస్థితి బీసీ సంఘాలకు ఏర్పడింది.కురుక్షేత్ర యుద్ధంలో చెప్పినట్టు 'అయిననూ హస్తిన పోయి రావలె'.. అన్నట్లు ఢిల్లీకి వచ్చి ధర్నా చేస్తున్నారు.మా మీద ఆధిపత్యం చెలాయించాలని చూడొద్దు.నిజాం పాలకులకు ఏ గతి పట్టిందో చూశారు.ఆంధ్రా పాలకులకు ఏం జరిగిందో చూశారు. మీరెప్పుడూ ఢిల్లీలో ఉండరు.గల్లీలోకి రావాల్సిందే.చిన్న సాయం చేస్తే జీవితాంతం గుర్తుపెట్టుకునే జాతులు మా బీసీ జాతులు.ఈ జాతులకు అన్యాయం చేస్తే ఎలా మర్చిపోతారు? దేశమంతటా మీరు అమలు చేస్తారా లేదా అని నేను అడగడం లేదు.మా తెలంగాణలో తీర్మానం చేసిన ప్రకారం పెంచమని మాత్రమే అడుగుతున్నాను' అని రేవంత్ అన్నారు.రాజకీయ పార్టీలన్నీ వ్యతిరేకించినా సరే అనేక బిల్లులు తెచ్చి చట్టాలు చేశారన్నారు.ట్రిపుల్ తలాఖ్ తెచ్చారని.ఆర్టికల్ 370 రద్దు చేశారని.వ్యవసాయంపై నల్ల చట్టాలు తెచ్చారని తెలిపారు.మరి రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడానికి ఏం సమస్య వచ్చిందని ప్రశ్నించారు.బీసీల కోసం ప్రాణాలు ఇస్తామని బండి సంజయ్ అంటారని..'మాకు మీ ప్రాణాలు వద్దు.42 శాతం రిజర్వేషన్లు ఇవ్వండి చాలు' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన బీసీ గర్జన మహా ధర్నాకు వివిధ పార్టీల ఎంపీలు మద్దు తెలిపారు.అసదుద్దీన్ ఓవైసీ, డీఎంకే కనిమొలి,ఎన్సీపీ ఎంపీ సుప్రియ సూలే మహాధర్నాకు మద్దతు ఇస్తూ ధర్నాలో పాల్గొన్నారు.అలాగే ఈ ధర్నాకు ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్,మంత్రులు పొన్నం ప్రభాకర్,కొండ సురేఖ,విప్ ఆది శ్రీనివాస్,ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్యేలు శ్రీహరి ముద్దిరాజు,మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, బిర్లా ఐలయ్య,ప్రకాష్ గౌడ్,ఎమ్మెల్సీ కోదండరాం, విహెచ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ హాజరయ్యారు.








గిరీష్ ధారమోని

త్రగుప్త చానెల్ నిర్వాహకుడు గిరీష్ ధారమోనిపై దాడి చేస్తుండగా పోలీసులు అతన్ని కిందకు తీసుకువస్తున్న పోలీసులు

## యూట్యూబ్ చానల్ నిర్వాహకుడు గిరిష్ దారమోనిపై కొందరు మహిళలు, యువకుల దాడి

బుద్వేల్, ఏప్రిల్ 2(ప్రభాత ఉదయం):చిత్రగుప్త యూట్యూబ్ చానెల్ యజమాని గిరిష్ దారమోని ఇంట్లోకి చొరబడి దాడి చేసిన సంఘటనలో ఐదుగురు మహిళలను రాజేంద్రనగర్ పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. వివరాలు ఈ విదంగా ఉన్నాయి... రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ రాధాక్రిష్ణనగర్ లోని జీఎస్ఆర్ హార్మోని అపార్ట్మెంట్ ప్లాట్ నెంబర్ 207లో గిరిష్ దారమోని–షఫాళి కుటుంబం నివాసం ఉంటుంది. వీరి వద్ద గిరిష్ దారమోని తల్లి వాణిశ్రీ దారమోని ఉంటుంది. గిరిష్ దారమోని చిత్రగుప్త యూట్యూబ్ చానెల్‌ను నిర్వహిస్తున్నాడు. గతంలో గిరిష్ దారమోని బీజేపీ సోషల్ మీడియా రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా పనిచేశాడు. ఆయనను 2024 నవంబర్‌లో పార్టీ సభ్యత్వం, పదవి నుంచి తొలగించారు. మంగళవారం రాత్రి 10:15 నిమిషాలకు రాధాక్రిష్ణనగర్ ఇంట్లోకి చొరబడ్డ కొంతమంది మహిళలు, యువకులు ఆయన ఉన్న గది తలుపులు బద్దలు కొట్టి లోపలికి ప్రవేశించి అతన్ని చితకబాదారు. బట్టలు చింపి చెప్పుల దండ మెడలో వేశారు. అడ్డుకోబోయిన స్నేహితుడు రామక్రిష్ణపై కూడా దాడి చేశారు. కొడుకును కొడుతుండగా అడ్డు వచ్చిన తల్లి వాణిశ్రీ దారమోని, భార్య షఫాలికి స్వల్ప గాయాలయ్యాయి. గొడవ జరుగుతుండగా గిరిష్ దారమోని ఫోన్ ద్వారా ఇచ్చిన సమాచారంతో అక్కడికి వచ్చిన పోలీసులకు కూడా గాయాలయ్యాయి.

**తాను ఎవరి గురించి అసభ్యంగా ప్రసారం చేయలేదు :**

**గిరిష్ దారమోని**

తన యూట్యూబ్ చానల్ చిత్రగుప్త్లాలో మహిళల పట్ల గానీ, మరే ఇతర నాయకుల పట్ల గాని అసభ్యంగా ప్రసారం చేయలేదు. జరుగుతున్న సంఘటనపై ప్రసారాలు చేస్తున్నాం. కావాలనే తనపై బీజేపీలోని కొందరు బడా నాయకుల ప్రమేయంతో దాడులు చేస్తున్నారు. తనతో మాట్లాడటానికి వచ్చిన వారు రాత్రి 10 గంటల తర్వాత వస్తారా.? వచ్చేటప్పుడు చెప్పుల దండ కూడా తీసుకుని వస్తారా.. అంటు ప్రశ్నించారు. తనకు న్యాయం చేయాలని కోరారు.

**ఐదుగురిని అరెస్ట్ చేశాం : రాజేంద్రనగర్ ఇన్ స్పెక్టర్ క్యాస్ట్రో**

రాత్రి వేళలలో తన ఇంటికి వచ్చి తలువులు బద్దలు కొట్టి తనపై దాడి చేశారని, అడ్డుకోబోయిన స్నేహితుడు రామక్రిష్ణ, తల్లి వాణిశ్రీ దారమోణి, భార్య వపాళి లకు కూడా గాయాలైనాయని గిరిష్ దారమోని అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేయడం జరిగింది. ఈ కేసులో ఇప్పటి వరకు ఐదుగురు మహిళలు కాంచన, శోభారెడ్డి, గీతారెడ్డి, పింకి పూజ లను అరెస్ట్ చేశాము. దాడిలో పాల్గొన్న ఇతరుల కోసం గాలిస్తున్నాం. దాడి సందర్భంగా పోలీసులను కూడా గాయపరచడంతో ఆ కేసులు కూడా నమోదు.. చేశాం. అదే సమయంలో మహిళలను కించపరిచే విదంగా యూ ట్యూబ్ చానల్ ప్రసారం చేశాడని పిర్యాదు చేయడంతో గిరిష్ దారమోనిపై కూడా కేసులు నమోదు చేశామన్నారు.

## రజతోత్సవాలపై నియోజకవర్గాల వారీగా సమావేశాలు

మొదటి పేజీ తరువాయి...

చింత ప్రభాకర్, మాణిక్ రావు, మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ్ రెడ్డి, సునీత లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరీ సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు క్రాంతి కిరణ్, భూపాల్ రెడ్డి, పార్టీ నేతలు జైపాల్ రెడ్డి, ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. ఉమ్మడి నిజామాబాద్‌కు చెందిన నేతలు, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, గణేశ్ గుప్తా, గంప గోవర్ధన్, జాజుల సురేందర్, హనుమంత్ షిండే, నిజామాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షుడు ఆశన్న గారిజీవన్ రెడ్డి, కామారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు ముజీబుద్దీన్, ఆయేషా షకీల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## లోక్‌సభలో వక్ఫ్ చట్టసవరణ బిల్లు

మొదటి పేజీ తరువాయి...

గుర్తు చేశారు. కానీ అప్పుడు యుపిఎ 123 ఆస్తులను డీనోటిఫై చేసి వక్ఫ్ బోర్డుకు ఇచ్చిందని కేంద్ర మంత్రి రిజిజు పేర్కొన్నారు. అయితే ఈ వక్ఫ్ సవరణ బిల్లు ఈ రోజు లోక్‌సభలో ప్రవేశపెట్టకుంటే.. పార్లమెంట్ భూమి సైతం వక్ఫ్ ఆస్తి అనే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వక్ఫ్ చట్టంలోని పలు క్రూరంగా పరిగణించే అంశాలను తమ ప్రభుత్వం తొలగించిందన్నారు. అంతేకాకుండా.. దక్షిణ భారతంలోని పలు రాష్ట్రాలు తమిళనాడు, కర్ణాటకలోని పలు దేవాలయాలతోపాటు హర్యానాలోని వివిధ గురుద్వారలను ముస్లిం సమాజం వక్ఫ్ భూమిగా క్లయిమ్ చేసిందని రిజిజు ఈ సందర్భంగా వివరించారు. అయితే తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయకూడదంటూ.. ప్రతిపక్షాలకు కేంద్ర మంత్రి రిజిజు చురకలంటించారు. ఈ అంశాన్ని రాజకీయం చేయడానికి ప్రతిపక్షాలు నడుం బిగించాయని మండిపడ్డారు. ఈ బిల్లుపై అన్ని వర్గాల అభిప్రాయాలు తీసుకున్నామని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ బిల్లును తీసుకురాకపోతే.. పార్లమెంట్ భూమిని కూడా వక్ఫ్ ఆస్తిగా చెబుతారని అన్నారు. బిల్లు గురించి విపక్షాలు అసత్య ప్రచారం చేశాయి. అందులోని అంశాలను లేవనెత్తి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయి. 1954లో తొలిసారి వక్ఫ్ చట్టం అమల్లోకి వచ్చింది. అది అప్రజాస్వామికం అని ఆనాడు ఎవరూ చెప్పలేదు. పార్లమెంట్ ఉభయ సభ్యులతో కూడిన జేపీసీకి అభినందనలు. మొత్తం 284 ప్రతినిధులు, 25 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల వక్ఫ్ బోర్డులు జేపీసీలో తమ వాదనలు వినిపించాయి. మేం బిల్లులో కొన్ని సానుకూల మార్పులు చేస్తే.. మమ్మల్ని ఎందుకు ప్రశ్నిస్తున్నారు.

# వరి పరిశోధనలలో మేటి రాజేంద్రనగర్‌లోని ఐఐఆర్ఆర్

బుద్వేల్, ఏప్రిల్2(ప్రభాత ఉధయం): రాజేంద్రనగర్ లోని భారతీయ వరి పరిశోధన సం స్థ(ఐఐఆర్ఆర్) కు డైరెక్టర్ గా ఉన్న డాక్టర్ రామన్ మీనాక్షి సుందరం పర్యవేక్షణలో ఆ సంస్థ దినదినాభివృద్ధి చెందుతు వరి పరిశోధనలలో దేశంలోనే అగ్రగామి సంస్థ గా రూపుదిద్దుకుంటోంది. భారత వ్యవసాయ పరిశోధనా మండలి (ఐసీఏఆర్) అనుబంధ సంస్థ అయిన ఐఐఆర్ఆర్ 1965లో రాజేంద్రనగర్ లో స్థాపించబడింది. అఖిల భారత సమన్వయ వరి అభివృద్ధి ప్రణాళిక(ఎఐసీఆర్‌ఎపీ) ద్వారా నూతన వరి వంగడాల అభివృద్ధి, దిగుబడి, పోషక విలువల స్థాయి నిర్ధారణ. దేశ వ్యాప్తంగా ఎంపిక చేసిన పరిశోధన క్షేత్రాలలో పరీక్షించుట మొదలైన అం శాలను ఐఐఆర్ఆర్ పర్యవేక్షిస్తుంది. ఈ సంస్థకు 2021 ఏప్రిల్ లో ఈ సంస్థకు డాక్టర్ రామన్ మీనాక్షి సుందరం డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించాక పరిశోధన రంగాలతో పాటు సంస్థలో మౌళిక సదుపాయాల కల్పనకు ఆయన పెద్ద పీట వేస్తున్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వివిధ రకాల ఒత్తిళ్లకు తటుకుని అధిక దిగుబడులను అందించే వరి వండగాలను రూపొందించదులో ఐఐఅర్అర్ విజయం సాధించింది. నిర్దిష్టమైన పరిశోధనా లక్షాలను రూపొందించి వాటిని సాదించడానికి నిబద్ధతతో కూడిన శాస్త్రవేత్తల బృందాలతో అహర్నిషలు కృషి చేస్తున్నారు. వరిలో ప్రధాన వ్యాదులైన కాటుక తెగులు(ఫాల్స్ స్మట్), పాము పొడ తెగులు(షేత్ బ్లెయిట్), గోదుమ రంగు మచ్చ తెగులు (బ్రౌన్ స్పాట్), నెమటోడ్ వ్యాధులను క్షేత్ర స్థాయిలో నిర్ధారించే విదంగా సౌకర్యాలను సంస్థలో కల్పించారు.



రాజేంద్రనగర్ లోని జాతీయ వరి పరిశోధనా సంస్థ

**27 నూతన వరి వంగాడాలు విడుదల :**

రాజేంద్రనగర్ లోని జాతీయ వరి పరిశోదన సంస్థలో గడిచిన నాలుగు సంవత్సరాలలో 27 నూతన వరి వంగడాలు విడుదల చేశారు. వాటితో పాటు మూడు సంకర జాతి వండడాలను కనుగొని విడుదల చేశారు. ఈ వంగడాలు వివిధ వాతావరణ పరిస్థితులను తట్టుకునే శక్తి కలిగి అధిక దిగుబడులను అందిస్తున్నాయి. వీటిలో అధిక స్థాయిలో పోషక విలువలు కలిగి ఉండటం. ప్రత్యేకత సంతరించుకుంది. జీనోమ్ ఎడిటింగ్ వంటి ఆధునాతన బయోటెక్నాలజీ విధానాల ద్వారా రూపొందించబడిన నూతన వరి వంగడాలు కూడా విడుదల కు ఈ సంస్థలో సిద్ధంగా ఉన్నాయి.



డాక్టర్ రామన్ మీనాక్షి సుందరం

**రైతులకు మేలు చేసే కార్యక్రమాలు :**

ఐఐఆర్ఆర్ డైరెక్టర్ డాక్టర్ మీనాక్షి రామన్ సుందరం సమర్థవంతమైన పర్యవేక్షణలో ఈ సంస్థ రెండు పేటేంట్లు, ఆరు కాపీ రైట్స్, ఎనిమిది నూతన టెక్నాలజీలను రూపొందించడంతో పాటు 36 నూతన విలక్షణ జన్యు వనరులను (జెనెటిక్ స్టాక్) అభివృద్ధి పరిచి జాతీయ వృక్ష జన్యు వనరుల సంస్థ(ఎన్బీపీజీఆర్)లో నమోదు చేశారు. 11 పరిశోధన ప్రాయోజిత ప్రాజెక్టుల ద్వారా రూ.25కోట్ల విలువైన పరిశోధన నిధులను సమకూర్చడంలో డాక్టర్ మీనాక్షీ రామన్ సుందరం విజయం సాదించారు. దేశ వ్యాప్తంగా ఉన్న 31 విశ్వవిద్యాలయాలు, వివిధ పరిశోధన సంస్థ లతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నారు. 9.720 రైతు కుటుంబాలకు మేలు చేసే విదంగా వ్యవసాయ సాంకేతిక ప్రదర్శనలను ఐఐఆర్ఆర్ లో నిర్వహించారు.

**ఆహార భద్రతను కాపాడటానికి కృషి :**

రైతులకు లాభసాటి వ్యవసాయాన్ని అందించే దిశగా యాంత్రిక విధానంలో నేరుగా విత్తే విధానాలకు, డ్రోన్ ఆధారిత వ్యవసాయ విధానాలకు ప్రజాధరణ కల్పించడంతో పాటు మోబైల్ ఆధారిత యాప్స్ ద్వారా వ్యవసాయ సాంకేతికతను రైతులకు అందించడంలో ఐఐఆర్ఆర్ ఎంతగానో కృషి చేస్తుంది. భారత దేశం యొక్క వరి ఆధారిత ఎగుమతి సామార్థ్యాలను పెంపొందిం చడంతో పాటు రికార్డు స్థాయిలో వరి ఉత్పత్తి ద్వారా దేశ ఆహార భద్రతను కాపాడటంలో ఈ సంస్థ కృషి ఎంతగానో ఉందని చెప్పవచ్చు.

# సోమ జగన్నాధం గుప్తా సంతాప సభ



సోమ జగన్నాధం గుప్తా చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న బీ ఆర్ ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జి పి కార్తీక్ రెడ్డి, తదితరులు



సోమ అండాలమ్మ ను ఓదారుస్తున్న పి కార్తీక్ రెడ్డి



సోమ జగన్నాధం గుప్తా చిత్ర పటం వద్ద నివాళులు అర్పిస్తున్న మైలార్ దేవుపల్లి డివిజన్ బీ ఆర్ ఎస్ అధ్యక్షుడు ఎస్ వెంకటేశ్, స్థానికులు కోట్ల చంద్రకాంత్, కాళీ భాయ్‌లు

బుద్వేల్, ఏప్రిల్ 2(ప్రభాత ఉదయం): బాబుల్ రెడ్డి నగర్ బస్తీ వ్యవస్థాపకులలో ఒకరు, ఆర్యవైశ్య సంఘం నాయకులు సోమ జగన్నాథం గుప్తా సంతాప సభ బుధవారం బాబుల్ రెడ్డి నగర్ లోని ఆయన నివాసంలో నిర్వహించారు. భార్య సోమ అండాలమ్మ, కుమారులు సోమ అశోక్ గుప్తా, సోమ శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సంతాప సభలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, వైశ్య సంఘం ప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**సోమ కుటుంబ సభ్యులను ఓదార్చిన బీఆర్ఎస్ నేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డి :**

సోమ జగన్నాథం సంతాప సభలో పాల్గొన్న బీఆర్ఎస్ నేత పట్లోళ్ల కార్తిక్ రెడ్డి సోమ జగన్నాథం గుప్తా సతీమణి సోమ అండాలమ్మ, కుమారులు సోమా అశోక్ గుప్తా, సోమ శ్రీనివాస్ గుప్తా లను ఓదార్చారు. కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ మై లార్ దేవుపల్లి డివిజన్ అధ్యక్షుడు ఎస్ వెంకటేశ్, స్థానిక నాయకులు, పాత్రికేయులు పాల్గొన్నారు.



## బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో నీళ్లు లేక అల్లాడుతున్న ప్రజలు

**బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావుల కోళ్ల నాగరాజ్**

బండ్ల గూడ,ఏప్రిల్ 02(ప్రభాత ఉదయం):బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లో నీళ్లు లేక అల్లాడుతున్న బండ్లగూడ జాగిర్ కార్పొరేషన్ ప్రజలు వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్,జలమండలి అధికారులకు నీటి సమస్యలపై బిఆర్ఎస్ పార్టీ నాయకుల మండిపాటు..బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావుల కోళ్ల నాగరాజ్,ప్రధాన కార్యదర్శి వి.రాముడు యాదవ్,బిఆర్ఎస్ నాయకులతో కలిసి అధికారులకు నీటి సమస్యలపై వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా బీజేఎంసీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావుల కోళ్ల నాగరాజ్ మాట్లాడుతూ...బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నీటి సమస్య తీవ్రంగా ఉండడంతో నీటి దాహార్తిని తీర్చాలని నీటి ఎద్దడి తలెత్తకుండా పరిష్కారం చూపాలని,వేసవి కాలం రాకముందే నీటి సమస్య ఏర్పడడం వారానికి ఒకసారి కూడా వచ్చే పరిస్థితి కనపడడం లేదు అని ఆందోళన వ్యక్తం చేశారు.ఉన్న బోర్లు అప్పుడే ఎండిపోయాయి.వాటర్ ట్యాంకర్లు కొని పోయించుకునే పరిస్థితి సామాన్య మధ్యతరగతి వారికి లేదని,రోజు తప్పి రోజు ఖచ్చితంగా నీళ్లు ఇవ్వాలని,ప్రజలకి నీళ్ల సమస్య తలెత్తకుండా రోజు విడిచి రోజు క్రమం తప్పకుండా నీళ్లు రెగ్యులర్ గా ఇవ్వాలని వారు అన్నారు.మంచినీళ్లు ఇవ్వలేని దౌర్భాగ్య పరిస్థితి మున్సిపల్ కార్పొరేషన్ లో ఉందని నీళ్లు లేక ప్రజల అవస్థలు పడుతున్నారని,వారి బాధ అధికారులకు అర్థం కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.గతంలో కేసీఆర్ సర్కార్ మిషన్ భగీరథతో త్రాగు నీటి కష్టాలు తీర్చిందని,మండువేశంలోనూ నీటి కష్టాలు లేకుండా తాగునీటి కష్టాలు తీర్చిందని గుర్తు చేశారు.నాలుగైదు సంవత్సరాల నుంచి లేని సమస్య మళ్లీ మొదలైందని వారం పది రోజులకు ఒకసారి నల్ల నీళ్లు వస్తున్నాయని ప్రజలు నల్ల నీరు ఎప్పుడు వస్తుందో అని ఎదురుచూస్తున్నారని అన్నారు.నగర జనాభాకు అనుగుణంగా ప్రణాళిక లేకపోవడం ఇదొక కారణమని,ఇప్పుడే ఇలా ఉంటే మునుముందు పరిస్థితి ఎలా ఉంటుందోనని ఆందోళన వ్యక్తం చేశారు.ఏప్రిల్ మే నెలలో తమ పరిస్థితి ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారని అన్నారు.ఇప్పటికైనా జలమండలి అధికారులు స్పందించి వాటర్ సమస్య లేకుండా రోజు విడిచి రోజు నీళ్లు సక్రమంగా విడుదల చేయాలని అధికారులను కోరారు.మున్సిపల్ కమిషనర్, జలమండలి అధికారులకు సమన్వయం లేకపోవడం దురదృష్టకరమని అన్నారు.వాటర్ సమస్య ఇదేవిధంగా కొనసాగితే రాబోవు రోజులలో బి ఆర్ ఎస్ పార్టీ పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వి.రాముడు యాదవ్,వెంకటేష్,గంగాని రవికుమార్, సుధాకర్, శాంతి,పాండు,మురళి,పెంటయ్య యాదవ్,వినోద్,మహేష్,రాజ్ కుమార్, ఇస్మాయిల్, జావేద్, మల్లేశ్వరి,మురళి,సిహెచ్ రాజు,హరికృష్ణ,ఉదయ్,సాయి,కాంత్,తదితర బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



**ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కృషి విజ్ఞాన కేంద్రాలలో వర్శిటీ లో పనిచేస్తున్న పర్మినెంటు ఉద్యోగులతో భర్తీ చేస్తానని వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య చెప్పడంతో బుధవారం రాజేంద్రనగర్ లోని వర్శిటీ పరిపాలన భవనం ముందు అల్దాస్ జానయ్య చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బోధనేతర సిబ్బంది సం ఘం నాయకులు ఎం శ్రీనివాస్ యాదవ్, ఎస్.జయరాం, తదితరులు**


**- బుద్వేల్, ప్రభాత ఉదయం**

## గొడవ వద్దన్నందుకు పోలీసులపై దాడి

బుద్వేల్ ఏప్రిల్ (ప్రభాత ఉదయం): పది మంది యువకులు గొడవపడుతున్నారని ఫోన్ వస్తే అక్కడికి వెళ్లి గొడవ వద్దని వారించిన పోలీసులపై యువకులు దాడి చేశారు. ఈ కేసులో ఐదుగురు యువకులను రాజేంద్రనగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాలు ఈ విదంగా ఉన్నాయి. రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ అంబియెన్స్ ఫోర్డ్ కాలనీ సమీపంలో మంగళవారం రాత్రి పది గంటల సమయంలో కొందరు యువకులు గొడవ పడుతున్నారని రాజేంద్రనగర్ పోలీసులకు ఫోన్ వచ్చింది. దీంతో పోలీసులు అక్కడికి వెళ్లి గొడవ పడుతున్న యువకులను వారించి వెళ్లిపోవాలని సూచించారు. గొడవ పడుతున్న యువకులు పోలీసులను కూడా పట్టిం చుకోకుండ వారిని తోసి వేశారు. దీంతో పోలీసులకు స్వల్ప గాయాలైనాయి. కానిస్టేబుల్ చం ద్రశేఖర్ పిర్యాదు మేరకు జలాల్ బానగర్, గోల్డెన్ హైట్స్ పరిసర ప్రాంతాలకు చెందిన ఖాజా అజ్ఞాన్(24), మహ్మద్ అర్బాజ్ ఖాన్(19), సయ్యద్ అబ్దుల్(21), ఖాజా ఫయాజుద్దీన్ (22), షేక్ ఇంతియాజ్ అలీ (22) లను అరెస్ట్ చేసి రిమాండుకు తరలించామని ఇన్స్పెక్టర్ క్యాస్ట్రో తెలిపారు.

## బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా గంగాని రవికుమార్

**బండ్లగూడజాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులతో సమావేశమైన కార్తీక్ రెడ్డి**





బండ్లగూడ, ఏప్రిల్ 2(ప్రభాత ఉదయం) బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రెటరీగా గంగాని రవికుమార్ నియమితులయ్యారు. బుధవారం మాజీ మంత్రి, మహేశ్వరం శాసనసభ్యురాలు రెడ్డి, రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గం బి ఆర్ ఎస్ ఇంచార్జ్ పి కార్తీక్ రెడ్డి ల చేతుల మీదుగా రవికుమార్ నియామకం పత్రం అందుకున్నారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పటోళ్ల కార్తిక్ రెడ్డి రవికుమార్ ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా పట్లోళ్ల కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలో కొనసాగుతున్నది ప్రజా పాలన కాదు... ప్రజలను హింసించే పాలనని అని ఆరోపించారు. ఒక వైపు పేదల ఇండ్లను వదలరు,మరోవైపు పక్షుల గుళ్లను వదలరు,ఇందిరమ్మ రాజ్యంలో అ ప్రకటిత ఎమర్జెన్సీ కనిపిస్తుందని విధ్వంసమే మీ ఎజెండనా అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు.ఇదేనా ప్రజా ప్రభుత్వం అర్ధరాత్రి బుల్డోజర్ లు ఎందుకు నడుస్తున్నాయి.హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పాలన చేతకాక భూములను అమ్మి జీతాలు ఇవ్వాలని చూస్తున్నా ఇలాంటి ముఖ్యమంత్రి మనకు ఉ ఒడడం మన దౌర్భాగ్యం అని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్నికలకు ముందు ఒక గుంట భూమి కూడా అమ్మకుండా చూస్తాం అని చెప్పి నేడు యూనివర్సిటీ భూములు ఎలా అమ్ముతున్నారని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. భూములను కాపాడాలని నిరసన చేస్తున్న విద్యార్థులను ఎక్కడికక్కడ అరెస్టు చేసి రాష్ట్రంలో ఒక నిర్బంధ కాండ కొనసాగిస్తున్నారని ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.భూముల వేలం పక్రియను ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని,విద్యార్థుల మీద పెట్టిన కేసులను తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు .సీఎం రేవంత్ రెడ్డి దుక్షర్య వల్ల పరిపాలన చేతకాక పోవడం వల్ల హైదరాబాదులో రియల్ ఎస్టేట్ పడిపోయిందన్నారు.భారత రాష్ట్ర సమితి 25 ఏళ్ల రజతోత్సవ మహాసభ ఈనెల 27న హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో జరగబోతుందని భారీ బహిరంగ సభ విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. నాడు కెసిఆర్ పాలనలో సాగు,త్రాగునీరుకు కరెంట్ కి ఎలాంటి కష్టం లేకుండా ఉన్నారని,ప్రజలు నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో హరిగోశలు పడుతున్న తీరు మనం చూస్తూనే ఉన్నామని తెలంగాణ ప్రజలు గమనిస్తూనే ఉన్నారని కెసిఆర్ ని ఎందుకు పోగొట్టుకున్నామా అనే బాధ ప్రజలలో బలంగా ఉందని మరోసారి కేసీఆర్ ని ముఖ్యమంత్రి చేసే దిశగా మనందరం కలిసి పోరాడాల్సిన అవసరం ఉందని కార్తీక్ రెడ్డి నాయకులకు దిశా నిర్దేశం చేశారు.అనంతరం కార్యనిర్వహక కార్యదర్శి గంగాని రవికుమార్ మాట్లాడుతూ...నాపై నమ్మకంతో కార్యనిర్వాహక కార్యదర్శి పదవి అప్పగించినందుకు ధన్యవా దాలు తెలియజేశారు.మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి,పట్లోళ్ల కార్తీక్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందు కోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.నా మీద విశ్వాసం తో నాకు బాధ్యతలు అప్పజెప్పినందుకు నిజాయితీగా పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తానని పార్టీ ఆదేశాల ప్రకారం క్రమశిక్షణతో పార్టీ బలోపేతం కోసం పనిచేస్తానని రాబోయే ఎన్నికలలో పట్లోళ్ల కార్తీక్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని తెలియజేస్తూ నాకు ఈ బాధ్యతలు అప్పజెప్పడానికి సహకరించిన బిజెయంసిబి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజు,ప్రధాన కార్యదర్శి రాముడు యాదవ్,మాజీ కార్పొరేటర్ రవీందర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు, వెంకటేష్, సుధాకర్,పాండు,శాంతి కుమారి నాయక్,,మురళి, పెంటయ్య యాదవ్,వినోద్,మహేష్,రాజ్ కుమార్,ఇస్మాయిల్, జావేద్, మల్లేశ్వరి మురళి,సిహెచ్ రాజు,హరికృష్ణ,ఉదయ్,సాయి, కాంత్, తదితరులు పాల్గొన్నారు.



బీసీ రిజర్వేషన్లపై ఢిల్లీ జంతర్ మంతర్ మద్ద జరిగిన ధర్నాలో పాల్గొన్న వ్యవసాయ విశ్వవిద్యాలయం బీసీ ఉద్యోగులు

## తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలి

రాజేంద్రనగర్, ఏప్రిల్ 2(ప్రభాత ఉదయం) తెలంగాణ ప్రభుత్వము బీసీలకు విద్యా ,ఉద్యోగ రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్ను అమలు చేస్తామని అసెంబ్లీలో బిల్లు ను కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని పార్లమెంట్లో బిల్లు పెట్టాలని డిమాండ్ చేస్తూ ప్రధాని మోడీ కి విజ్ఞప్తి చేశారు. పార్లమెంటు సమావేశాలు రెండు రోజులు ఉండగానే బిల్లు పెట్టకపోవడంతో ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద బుధవారం బీసీల మహాధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంఘాల అధ్యక్షులతో పాటు ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది. అగ్రికల్చర్ యూనివర్సిటీ బీసీ ఉద్యోగుల సంఘ అధ్యక్షులు బిక్షపతి , కృష్ణ రజనీకాంత్, కె కిషన్ ,డాక్టర్ వెంకటేశ్వర్లు లు పాల్గొన్నారు.


# కోట్లాది రూపాయలను ఖర్చు చేసి నిర్మించిన కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను గాలికొదిలేశారు



నిరుపయోగంగా కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్




వలలో చిక్కుకుని చనిపోయిన పావురాలు



భద్రయ్య, యోగా గురువు



శివాజీ రావు, వాకర్స్ అసోసియేషన్ అద్యక్షుడు






వాకర్స్ అసోసియేషన్ సభ్యులు రాజు, ప్రసాద్

బుద్వేల్, ఏప్రిల్2(ప్రభాత ఉదయం) : కోట్లాది రూపాయలతో నిర్మించిన కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను జీహెచ్ఎంసీ అధికారులు గాలికొదిలేయడంతో స్పోర్ట్స్ కాంప్లెక్స్ చుట్టూరా ఏర్పాటు చేసిన నెట్ లో చిక్కుకున్న పావురాలు వందల సంఖ్యలో మృత్యువాత పడ్డాయి. ఆరోగ్యం కోసం స్పోర్ట్స్ కాంప్లెక్స్ కు మార్నింగ్ వాక్ కు యోగ చేసుకోవడానికి, స్కేటింగ్ అడటానికి వస్తున్న వారు ఆ వాసనను తట్టుకోలేక వాకింగ్ కు రాని పరిస్థితులు నెలకొన్నాయి. ఆరోగ్యాలను కాపాడుకోవడానికి వాకింగ్ కు పద్దామంటే అనారోగ్యాల పాలవుతున్నామని, తమ భాదలు ఎవరికి చెప్పుకోవాలని వారు ప్రశ్నిస్తున్నారు.

**ఇదీ కథ :**

2008లో శంకుస్థాపన చేసిన కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నేటికి ప్రజలకు, క్రీడాకారులకు అందుబాటులోకి రాలేదు. గత శాసన సభ ఎన్నికల ముందు హడావిడిగా ఈ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను ప్రారంభించినప్పటికీ ఇంకా ఇక్కడ అనేక పనులు మిగిలే ఉన్నాయి. అయితే పరిసర బస్తీల ప్రజలు ఈ స్పోర్ట్స్ కాంప్లెక్స్ కు ఉదయం, సాయంత్రం వేళలలో వచ్చి వాకింగ్ చేయడం, యోగా చేయడం, ఆటలు ఆడుకోవడం లాంటివి చేస్తుంటారు. స్పోర్ట్స్ కాంప్లెక్స్ భవనం చుట్టూరా జీహె చ్ఎంసీ అధికారులు ఏర్పాటు చేసిన నెట్(వల) లో చిక్కుకున్న వందలాది పావురాలు వారం రోజులుగా మరణించాయి. పావురాలు మరణించడంతో దుర్వాసన వస్తుంది. దీంతో మార్నింగ్ వాకర్స్ గానీ, యోగా చేసుకునే వారు కాని ఇక్కడ వాకింగ్, యోగా చేయలేకపోతున్నారు. దీంతో తాము ఆరోగ్యం కోసం వస్తే అనారోగ్యాల పాలయ్యే ప్రమాదం ఉందని వాపోతున్నారు.

**అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి : భద్రయ్య, యోగా గురువులు**

ఆరోగ్యమే మహా భాగ్యమన్నారు పెద్దలు. కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ కు చుట్టురా ఏర్పాటు చేసిన వలలో చిక్కుకున్న వందల సంఖ్యలో పావురాలు మరణించాయి. దీంతో దుర్వాసన వస్తుంది. యోగా చేయలేకపోతున్నాం. జీహెచ్ఎంసీ అధికారులు స్పందించి మరణించిన పావురాలను నెట్ లలోంచి తొలగించి దూరంగా వేయాలి. ఆరోగ్యం కోసం స్పోర్ట్స్ కాంప్లెక్స్ కు వస్తే ఆనారోగ్యాల పాలయ్యే ప్రమాదం ఉంది.

**ప్రజా ప్రతినిధులు పట్టించుకోవాలి . శివాజీరావు, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు**

కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో మరణించిన పావురాల గురించి జీహెచ్ఎంసీ అధికారులకు ప్రజా ప్రతినిదులు తెలియజేయాలి. ప్రతి రోజు 200 సుంది వరకు వాకింగ్ యోగా, స్కేటింగ్, క్రీడాపోటీలలో పాల్గొనే వారు కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ కు వస్తున్నారు. వారికి పావురాల పల్ల వస్తున్న దుర్వాసన వల్ల ఇబ్బందిగా ఉంది. ఈ సమస్యకు పరిష్కారం చూపాలి.

**ప్రజలకు అందుబాబులోకి స్పోర్ట్స్ కాంప్లెక్స్ తీసుకురావాలి : రాజు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు**

కొట్లాది రూపాయలతో కాటేదాన్ లో నిర్మించిన స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను ప్రజలకు క్రీడా కారులకు అందుబాటులోకి తీసుకురావాలి. అనేక పరిశ్రమలతో కాలుష్యాన్ని విదజల్లే ప్రాంతంలో జీవిస్తు బిన్నాం. మార్నింగ్ వాక్ చేస్తే ఆరోగ్యం గా ఉంటామనుకుంటే కాటేదాన్ స్పోర్ట్ కాంప్లెక్స్ నెట్ కు చిక్కుకుని మరణించిన పావురాల వల్ల వస్తున్న దుర్వాసన వల్ల అనారోగ్యాలపాలయ్యే ప్రమాదం ఉంది. క్రీడాకారులకు స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను అందుబాటులోకి తీసుకురావాలి.

**స్పోర్ట్స్ కాంప్లెక్స్ పరిసరాలను శుభ్రం చేయాలి : ప్రసాద్, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు**


జీహెచ్ఎంసీ అధికారులు భారీ క్రేన్ ను తీసుకువచ్చి చనిపోయిన పావురాలను నెట్ల నుంచి తొలగించి వాటిని సమాధి చేయాలి. స్పోర్ట్స్ కాంప్లెక్స్ చుట్టురా ఉన్న చెట్లను చదును చేయాలి. క్రీడాకారులకు అందుబాటులో ఉండే విదంగా జాగ్రత్తలు తీసుకోవాలి.



సోమ అండమ్మను ఓదారుస్తున్న బి ఆర్ ఎస్ యువనేత కార్తీక్ రెడ్డి
సోమ జగన్నాథం గుప్తా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రాజేంద్రనగర్ బి ఆర్ ఎస్ ఇంచార్జ్ పి కార్తీక్ రెడ్డి

## సోమ జగన్నాథం గుప్తా చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన రాజేంద్రనగర్ బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి పట్లోల కార్తిక్ రెడ్డి

రాజేంద్రనగర్,ఏప్రిల్ 02(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్ చెందిన బి ఆర్ ఎస్ నాయకులు సోమ శ్రీనివాస్ గుప్తా కుటుంబ సభ్యులను నియోజకవర్గం బి ఆర్ ఎస్ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి బుధవారం రాత్రి పరామర్శించారు. సోమా శ్రీనివాసు గుప్త తండ్రి జగన్నాథం గుప్త ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.మైలార్ దేవులపల్లి డివిజన్ బాబురెడ్డినగర్ లోని ఆయన సోమ శ్రీనివాస్ గుప్తా నివాసంలో నిర్వహించిన సోమ జగన్నాథం గుప్తా సంతాప సభకు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో మైలార్ దేవులపల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ కురుమ, కొలన్ సుభాష్ రెడ్డి,డి.రమేష్ ముదిరాజ్,రాఘవేందర్ యాదవ్, లక్ష్మీరాజ్, జయప్రకాష్, మైసిరెడ్డి,రాజేష్ యాదవ్, మహేష్ రాజు,ఈశ్వర్,హనుమంతు,అరుణ్ ముదిరాజ్,సురేష్ ముదిరాజ్, అశోక్,రవి,కిషోర్, తదితరులు ఉన్నారు.





## పూలే జయంతి ఉత్సవాలకు రండి

### మాజీ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి ని కలిసి ఆహ్వానం పలికిన ఉత్సవాల కమిటీ ప్రతినిధులు

శ్రీనగర్ కాలనీ, ఏప్రిల్ 2 (ప్రభాత ఉదయం): ఈనెల 11వ తేదీన రాజేంద్రనగర్ లో నిర్వహించనున్న మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలకు హాజరుకావాలని మాజీమంత్రి పి సబితా ఇంద్రారెడ్డి , బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి పి కార్తీక్ రెడ్డి లను కలిసి ఆహ్వాన పత్రాలను అందజేశారు. పూలే జయంతి ఉత్సవ కమిటీ ప్రతినిధులు బుధవారం శ్రీనగర్ లోని మాజీ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి నివాసానికి వెళ్లి తప్పకుండా పూలే జయంతి వేడుకలకు రావాలని కోరారు.

## అధ్యక్షుడు రాలేదా అని అడిగిన మాజీ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి

తనను కలిసి పూలే జయంతి వేడుకలకు రావాలని ఆహ్వాన పత్రికలను అందజేసిన కమిటీ ప్రతినిధులను ఉత్సవాల కమిటీ అధ్యక్షులు గా నియమితులైన బండారి శంకర్ రాలేదా అని ప్రశ్నించినట్లు తెలిసింది. దానికి కమిటీ సభ్యులు బండారి శంకర్ అందు బాటులో లేరని సమాధానం ఇచ్చినట్లు సమాచారం. సబిత ఇంద్రారెడ్డిని కలిసిన వారిలో పూలే జయంతి ఉత్సవాల కమిటీ ప్రతినిధులు కె . కృష్ణమాచారి, అక్కెం రాఘవేందర్ యాదవ్, బంగి శ్రీను, కొండల్ ముదిరాజ్, కోళ్ల మీది యాదయ్య ముదిరాజ్, డీ సత్యనారాయణ ముదిరాజ్, తానేష గౌడ్, జి .రాజు పైల్వాన్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రశాంతంగా ముగిసిన పది పరీక్షలు

గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 2 (ప్రభాత ఉదయం)జిల్లా వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. విద్యార్థులు పరీక్షా కేంద్రాల వద్ద కేరింతలు కొడుతూ బయటకు వచ్చారు. దీంతో అక్కడ సందడి వాతావరణం నెలకొంది. మార్చి 21వ తేదీన పది పరీక్షలు ప్రారంభమైన సంగతి తెలిసిందే. బుధవారం సోషల్ స్టడీస్ పరీక్షతో పది పరీక్షలు ముగిశాయి. టెన్త్ ఎగ్జామ్స్‌కు 99.57 శాతం మంది విద్యార్థులు హాజరైనట్లు డీఈఓ అబ్దుల్ ఘని వెల్లడించారు. పది పరీక్షలకు రెగ్యులర్ విద్యార్థులు 7,600 మంది దరఖాస్తు చేసుకోగా, 7,567 మంది ఎగ్జామ్స్ రాశారు. 33 మంది పరీక్షలకు హాజరు కాలేదు. ప్రయివేటు విద్యార్థులు ఇద్దరు దరఖాస్తు చేసుకోగా, ఇద్దరు హాజరయ్యారు. పది పరీక్షలను 40 సెంటర్లలో నిర్వహించారు. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలను నిర్వహించారు. ఎక్కడా మాస్ కాపీయింగ్‌గానీ, మాల్ ప్రాక్టీస్‌గానీ జరగలేదని, పరీక్ష లు ప్రశాంతంగా ముగిసినట్టు డీఈవో అబ్దుల్ ఘని తెలిపారు. ఎక్కడా సమస్యలు తలెత్తకుండా విజయవంతంగా నిర్వహించడంలో అధికారులు ముఖ్యపాత్ర వహించారన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఆరోగ్యశాఖ ఆధ్వర్యం లో వైద్యశిబిరాల ఏర్పాటుతోపాటు 163 సెక్షన్ విధించడం, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడంలో అధికారులు చేసిన కృషిని అభినందించారు.



## పోరాట యోధుడు సర్వాయి పాపన్న

గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 2 (ప్రభాత ఉదయం)గౌడ కులస్తుల సంక్షేమం కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. బుధవారం కేటిదొడ్డి మండల కేంద్రంలో గౌడ సంఘం మండల నాయకులు యుగంధర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతి వేడుకల్లో గద్వాల ఎమ్మెల్యే పాల్గొన్ని అయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...17వ శతాబ్దాంలో జన్మించిన సర్వాయి పాపన్నగౌడ్ కులవృత్తి చేసుకుంటూ జీవించేవాడని చెప్పారు. తురుష్క, మొగలుల పాలనలో సైనికుల ఆగడాలను ఎదిరించి గౌడ కులస్తుల సంక్షేమం కోసం పోరాడారని తెలిపారు. ఈ కార్యక్రమంలోవ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు పచ్చర్ల శ్రీధర్ గౌడ్, ఆలయం కమిటీ చైర్మన్ బోయ వెంకటరాములు, మాజీ గ్రంథాలయ ఛైర్మన్ జంబు రామన్ గౌడ, నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, విజయ్, రాజశేఖర్ , రామకృష్ణ నాయుడు, ఉరుకుందు, చంద్రశేఖర్, నవీన్ రెడ్డి, మల్లేష్ గౌడ్, గోపి, శేఖర్, కాసీం, శేఖర్ రెడ్డి, టీచర్ గోవిందు, పవన్ రెడ్డి, నాసిర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సన్న బియ్యం ప్రతి ఒక్కరికి చేరాలనేది ప్రజా ప్రభుత్వం ఆకాంక్ష

చెన్నూర్, ఏప్రిల్ 02. (ప్రభాత ఉదయం) రాష్ట్రంలోని పేదల కడుపు నింపేందుకు ప్రజా ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు, చెన్నూర్ మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోదరి రాజబాపు అన్నారు. చెన్నూర్ మండలంలోని సోమనపల్లె గ్రామంలో ప్రజా పంపిణీ ద్వారా పేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలోని పేదలకు సన్న బియ్యం పంపిణీ చేశారు. ప్రజా ప్రభుత్వం పేదల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీటవేస్తోందన్నారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, సేవాదళ్ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### గద్వాల పట్టణంలోని ఆక్రమణకు గురవుతున్న కొత్త బావిని పునరుద్ధరిస్తామని

# రాజ కుటుంబాలకు హామీ ఇచ్చిన కలెక్టర్



కొత్త బావి పూడ్చివేతపై కలెక్టర్ సంతోష్ కు ఫిర్యాదు చేస్తున్న గద్వాల సంస్థాన వారసులు



కొత్త బావిని సందర్శించిన గద్వాల వారసులు



కొత్త బావి పూడ్చివేతపై మీడియాతో మాట్లాడుతున్న మాజీ మున్సిపల్ చైర్మన్ జి. వేణుగోపాల్

### ఆక్రమణకు గురైన చారిత్రక బావిని సందర్శించిన రాజా వంశీయులు

### ‌లికొత్త బావిని అక్రమంగా గూర్చి వేయలేదు

### లిగతంలో కలెక్టర్ ఇచ్చిన నోటీసు మేరకు కొత్త బావిని పూడ్చి వేయడం జరిగింది: మాజీ మున్సిపల్ చైర్మన్ జి వేణుగోపాల్

### లికొత్త భావి స్థలం ఆక్రమణ చేయలేదు... మేము కొనుగోలు చేశాము: మాజీ మున్సిపల్ చైర్మన్ జి వేణుగోపాల్

గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 2(ప్రభాత ఉదయం) జోగులాంబ గద్వాల్ జిల్లా పురాతన కట్టడాల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో రాజ కుటుంబాలు (వారసులు) కొత్త బావిని పరి రక్షించాలని, పునరుద్ధరించాలని గత రెండు నెలలుగా జరుగు తున్న పరిణామాలు తీవ్ర ఆందోళనలు కలిగిస్తున్నాయని గద్వాల పట్టణంలోని పురాతనమైన కొత్త బావినీ అలాగే అన్ని కట్టడాలను సంరక్షించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ సంతోష్ ను గద్వాల సంస్థానాధీశులు కలిసి వినతి పత్రం అందజేశారు .ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ ఎంబి సంతోష్ సంస్థానాధీశుల కుటుంబా లతో మాట్లాడుతూ ...పట్టణంలోని ఇతర బావుల్ని ఎలా సంరక్షిం చామో అదే మాదిరిగా కొత్త బావిని కూడా సంరక్షించి పర్యాటక కేంద్రంగా మారుస్తామని అన్ని విధాల అన్ని అంగులతో తిరిగి పాత పురాతన స్థితికి వారం రోజుల్లో తీసుకువస్తామని ఆయన ఖచ్చితమైన హామీని ఇవ్వడం జరిగింది. బావిని ఆక్రమణ చేసిన వ్యక్తులతో కూడా మాట్లాడానని వారిని కూడా ఒప్పించడం జరిగింది.బావిని అన్ని విధాల సంరక్షిస్తామని గట్టి హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రాజ కుటుంబాల వారసులు విక్రమ సువాసినీ రెడ్డి, వెంకటకృష్ణారెడ్డి,వెంకటాద్రి రెడ్డి, విక్రమ్ సింహారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ... రాజ కుటుంబాల మైన మేము ఏనాడు రాజా వంశస్థులకు చెందిన ఆస్తులను కట్టడాలను ఆక్రమించుకోవడానికి ప్రయత్నం చేయలేదని ఏనాడో మా పెద్దలు వాటిని ప్రజల పరం చేశారని ఆ ఉద్దేశాన్ని లక్ష్యాన్ని తాము ఆటంక పరచలేదని అవి ప్రజలకు చెందాలని మేము భావిస్తున్నామని పట్టణంలోని అనేక బావుల్ని ఇప్పటికే ఆక్రమించుకున్నారని మిగిలిన కొన్ని బావులను కూడా రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులు, పౌరులపై పట్టణ వాసులపై ఉందని రాబోయే తరాలకు మా పెద్దల చారిత్రక నిర్మాణాలు,చరచరాస్తిని అందించామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. లికొత్త బావి దగ్గర బావిని పూడ్చిన విధానాన్ని మట్టిని చూసి ఇంత దారుణం జరుగుతుందని ఈ బావిని పూడ్చడానికి వారికి ఎలా మనసు ఒప్పిందో తెలియటం లేదని ఇంత దారుణానికి ఒడిగట్టారు ఇకనైనా ప్రజలు ప్రజాప్రతినిధులు గద్వాల సంస్థానానికి ఉన్న అపురూపమైన బలమైన పురాతన కట్టడాలని సంరక్షించుకోవాలని సంరక్షించుకోకపోతే చరిత్ర మనల్ని క్షమించదని ఎవరు ఆక్రమించుకున్న వారు చరిత్ర హీనులుగా మిగిలిపోయే స్థితి రాకూడదని వారు తీవ్ర ఆవేదనని వ్యక్తం చేశారు.తమ పెద్దలు చేసిన గొప్ప పురాతన సంపదను కాపాడుకోలేక పోయామని మీరైనా కాపాడమని ప్రజలకు విజ్ఞప్తి చేశారు గత రెండు నెలలుగా జరుగుతున్న ఈ పరిణామం తమను ఎంతో కలిసివేసిందని ఇక ఈ వివాదానికి ముగింపు పలకాలని అందరికీ ఆవేదనతో విన్నవించారు. ఈ మొత్తం కార్యక్రమాల్లో రాజ కుటుంబాల వెంట సీనియర్ సిటిజన్ ఫోరం పురాతన కట్టడాల పరిరక్షణ సమితి అధ్యక్షులు మోహన్ రావు అఖిలపక్ష కమిటీ జిల్లా అధ్యక్షుడు నాగరదొడ్డి వెంకటరాములు సిపిఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు బిఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య సిపిఎం జిల్లా నాయకుడు నరసింహ ఎస్వీ హనుమంతు మల్దకల్ మాజీ సింగిల్ విండో అధ్యక్షులు కేశవరెడ్డి ప్రజా సంఘాల నాయకుడు సాదిక్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### అక్రమం కాదు సక్రమమే : మాజీ మున్సిపల్ చైర్మన్ వేణుగోపాల్

గద్వాల పట్టణ కేంద్రంలో రాజులనాటి కొత్త బావి పూడ్చివేతపై ఆ భూమిని కొనుగోలు చేసిన మాజీ మున్సిపల్ చైర్మన్ జి వేణుగోపాల్ మీడియా కు గత కొన్ని రోజులుగా వస్తున్న కథనాలపై వివరించారు. ఈ సందర్భంగా జి వేణుగోపాల్ మాట్లాడుతూ 1954-55 లో శ్రీ రాజా రాంభూపాల్ పేరు నుండి అబ్దుల్ వహాబ్ పేరు మార్పు చేశారని. దాము 1975లో అబ్దుల్ వహాబ్ ద్వారా సంక్రమించిన హక్కుదారులు రహీమత్ బి భర్త సుల్తాన్ మహమ్మద్ ,మక్బూల్ పాషా తండ్రి సుల్తాన్ మహమ్మద్,నూర్ పాషా తండ్రి సుల్తాన్ మహమ్మద్ వీరి ద్వారా కొనుగోలు చేసి జి.జీవేశ్వర్ పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించుకున్నామన్నారు. కొత్త బావి పూడ్చివేతపై మున్సిపల్ అధికారులు చేస్తున్న కూల్చివేతలపై మాజీ మున్సిపల్ చైర్మన్ జి వేణుగోపాల్ రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టు నుండి నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులను తెచ్చుకున్నట్లు మీడియాకు చూపించారు. గత కొన్ని రోజులుగా గద్వాల పట్టణంలో కొత్త బావిని అక్రమంగా పూడ్చివేశారని చేస్తున్న ఆరోపణలను మాజీ మున్సిపల్ చైర్మన్ జి వేణుగోపాల్ తీవ్రంగా ఖండించారు. రాజవంశీల భూమి అనంతరం హక్కుదారుల నుండి తాము కొనుగోలు చేశామని తమ రిజిస్ట్రేషన్ పత్రాల ప్రకారం ఇంకా ఒక గుంట భూమి తక్కువనే ఉందని ఆయన వివరించారు. ప్రజా జీవితంలో ఉన్న నేను గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ప్రజల ఆమోదమేరకు కొత్త బావి పూడ్చివేతపై నిర్ణయం తీసుకుంటానని ఆయన స్పష్టం చేశారు. అనవసరమైన అసత్య ఆరోపణలు చేసే ముందు వాస్తవాలు తెలుసుకొని ప్రజలకు తెలియజేయాలని ఆయన ఆరోపణలు చేస్తున్న వారికి సూచించారు.



మృతుడు నవీన్



స్కూల్ ముందు నిరసన

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 2(ప్రభాత ఉదయం) విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతిచెందిన ఘటన గద్వాల మండలం వీరాపురం గ్రామ శివారులో బుధవారం చోటుచేసుకుంది. గద్వాల రూరల్ ఎస్ఐ శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. వెంకటోంపల్లి గ్రామానికి చెందిన నవీన్ (35) గద్వాల మండలం వీరాపురం రోడ్డులో గల ఎస్ఆర్ విద్యానికేతన్ స్కూల్ వద్ద సెంట్రింగ్ పని చేస్తుండగా ప్రమాదవశాత్తు ఐరన్ అడ్డడి విద్యుత్ వైర్లపై పడి నవీన్ కరెంట్ షాక్‌తో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే ప్రమాదం చోటు చేసుకుందని ఆరోపిస్తు స్కూల్ ముందు నిరసన చేపట్టారు. విషయం తెలుసుకున్న గద్వాల రూరల్ ఎస్ఐ శ్రీకాంత్ సంఘటన స్థలానికి చేరుకుని, పరిస్థితిని సమీక్షించారు. పోలీసులు నచ్చచెప్పడంతో బాధితులు ఆందోళన విరమించి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. స్కూల్ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు పో లీసు లకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు గద్వాలరూరల్ పోలీసులు తెలిపారు. మృతుడికి భార్య తో పాటు ఇద్దరు కుమారులు ఉన్నారు.



## మాజీ ఎంపీపీతో బీఆర్ఎస్ నాయకులు బేటీ

### మాజీ ఎంపీపీని మర్యాదపూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ జిల్లా నాయకులు

### స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలి

గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 02 (ప్రభాత ఉదయం) కేటిదొడ్డి మాజీ ఎంపీపీ మనోహరమ్మ, నాయకులు చక్రధర్ రావుతో పాటు మరి కొంత మంది నాయకులతో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బాసుశ్యామల హన్మంతునాయుడు బేటి అయ్యారు. బుధవారం కేటిదొడ్డి మండలం గంగన్ పల్లి వారి నివాసంలో జిల్లా నాయకులు బాసు హన్మంతునాయుడు వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. బీఆర్ఎస్ పార్టీ బలోపేతం చేస్తూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నడిగడ్డలో బీఆర్ఎస్ జెండా ఎగురవేసేందుకు బీఆర్ఎస్ శ్రేణులు కృషి చేయాలన్నారు. గత కొంతకాలంగా మౌనంగా ఉన్నా మాజీ ఎంపీపీ, ఆమె కుమారుడు, ముఖ్యనాయకులు తిరిగి బీఆర్ఎస్ పార్టీలోకి చేరడం ఇప్పుడు నడిగడ్డలో చర్చనీయాంశంగా మారింది. తాను బీఆర్ఎస్ పార్టీ గుర్తుతోనే ఎంపీపీగా గెలిచానన్ని, ఇంకా బీఆర్ఎస్ లోనే ఉన్నట్లు వారు పేర్కొన్నారు.

### బిఆర్ఎస్ లోనే కొనసాగుతాం.. కేటీదొడ్డి మాజీ ఎంపీపీ మనోరమ్మ

తాము బిఆర్ఎస్ లోనే కొనసాగుతామంటు కేటీ దొడ్డి మాజీ ఎంపీపీ మనోరమ్మతో పాటుచక్రధార్ రావు ప్రకటించారు. మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్, జిల్లా నాయకులు బాసు హన్మంతునాయుడు నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతం చేస్తూ గద్వాలలో మరోసారి గులాబీ జండా ఎగిరేవిధంగా కృషి చేస్తామని వారు వెల్లడించారు. బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ పటిష్టతకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా నాయకులు బాసు హన్మంతునాయుడు తెలిపారు.ఈ కార్యక్రమంలో గట్టు మాజీ జడ్పీటీసి శ్యామల, బిఆర్ఎస్ నాయకులు హనుమంతు నాయుడు,మోనేష్ మారోజు,ఎస్ రాము,వెంకటేష్ నాయుడు,శేఖర్ నాయుడు,రాజు నాయుడు,మునీమౌర్యా,శ్రీ రాములు పాల్గొన్నారు.




## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రజలకు వివరించాలి:

### ఎమ్మెల్యే జిఎంఆర్

కొత్తకోట, ఏప్రిల్ 2(ప్రభాత ఉదయం)బిజై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రజల ముందుకు తీసుకెళ్లాలని దేవరకద్ర నియోజకవర్గం శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం జై బాపు జై భీమ్ జై సంవిధాన్‌పై కొత్తకోట పట్టణంలో కొత్తకోట టౌన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాదయాత్ర నిర్వహించారు. కొత్తకోట పట్టణంలో ఉన్న అంబా భవాని దేవాలయంలో పూజలు నిర్వహించి కొత్తకోట టౌన్‌లో 1వ వార్డ్ 2వ వార్డ్ 3వ వార్డ్ లలో పాదయాత్ర నిర్వహించారు. పొట్టి శ్రీరాములు విగ్రహం దగ్గర ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ మన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు చేసిన అభివృద్ధి పనులను జై బాపు, జై భీమ్, జై సంవిధాన్‌పై ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ చైర్మన్, జిల్లా టౌన్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్

కొత్తకోట,ఏప్రిల్ 2 (ప్రభాత ఉదయం) కొత్త కోట మున్సిపాలిటీ కేంద్రంలో బుధవారం సాయంత్రం రైతులతో కలిసి దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పంట నష్టపోకుండా పండించిన పంటను అమ్ముకునేందుకు ప్రభుత్వం రైతుల కు మంచి గిట్టుబాటు ధర వచ్చే విధంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాసరెడ్డి, తాసిల్దార్ వెంకటేశ్వర్లు, ఏవో యాస్మిన్,జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శులు బోయేజ్, కృష్ణారెడ్డి, డాక్టర్ పి జె బాబు,శేఖర్ రెడ్డి, ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, సుభాష్, సుజ్ఞానం, అమ్మ పల్లి బాలకృష్ణ, సంద వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. “RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608